ప్రభుత్వ విధానాలపై రైతుల్లో ఆగ్రహం

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి

పల్లా సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, మే 18: రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీరు, కరెంట్ సమస్యలతో రైతులు అష్టకష్టాలు పడగా, బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం పండుగలా మారడంతో పంట ఉత్పత్తులు పెరిగాయన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. సాగునీరు లేక, కరెంటు అందక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని సుందరరాంరెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు నెలల తరబడి పడిగాపులు పడే పరిస్థితి ఉందన్నారు. అకాల వర్షాలకు తడిసి మొలకలు వస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఈ నెల 27న ఎన్నికలు జరుగుతున్నందున బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్న ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పల్లా సుందరరామిరెడ్డి పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పక్షాన బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న బ్లాక్‌మెయిలర్ అని, అతడిలో నయా నయాం పోకడలు ఉన్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో సమస్యలపై కొట్లాడే అవకాశం ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు

బాధితులను పరామర్శిస్తున్న ఎంపీడీవో, కార్యదర్శి

బచ్చన్నపేట, మే 18 : రోడ్డు ప్రమాదంలో ఉపాధిహామీ కూలీలకు తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండలంలోని మొండికుంట సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నరామన్‌చర్లకు చెందిన గుండా శారద, కర్రె సిద్ధులు, కర్రె పద్మ ఉపాధిహామీ పనులు ముగించుకుని టీవీఎస్ ఎక్సెల్‌పై ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారి మొండికుంట వద్ద రోడ్ క్రాస్ చేస్తుండగా గోపాల్‌నగర్‌కు చెందిన వ్యక్తి బైక్‌పై వస్తూ ఢీకొట్టాడు. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితులను జనగామ ఏరియా దవాఖానకు తరలించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని జనగామ ఏరియా దవాఖానలో చేర్చారు. అతడి తలకు తీవ్ర గాయాలవడంతో హైదరాబాద్‌కు తరలించారు. ఇదిలా ఉండగా జనగామ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధిహామీ కూలీలను ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్ పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వారు వైద్యులను కోరారు.

త్వరలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు

ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రఘోత్తంరెడ్డి

జనగామ చౌరస్తా, మే 18 : త్వరలోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులుంటాయని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 170 మందిని ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. త్వరలోనే మల్టీ జోన్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంలు, పండిట్‌ల పదోన్నతులు, బదిలీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల్ల మహిపాల్‌రెడ్డి, నూకల ఎల్లారెడ్డి, ఎంఈవో భగవాన్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, పసునూరి సోమరాజు, ఐ వెంకట్‌రెడ్డి, యాదగిరి, రాజా సురేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రమేశ్, శ్రీనివాస్, అంజిరెడ్డి, రామచంద్రం, ఆంజనేయులు, సత్యనారాయణ, సంతోష్ కుమార్, నర్సింహులు, అనిల్ కుమార్, శ్రవణ్, సంతోష్ కుమార్, ప్రమోద్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, బికోజి, సీతారామయ్య, సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ బుక్ పబ్లికేషన్‌లో పని చేయుటకు లేడీ టీచర్ ట్రైనర్స్ (3) కావలెను. డిగ్రీ, ప్రీ ప్రైమరీ/ ప్రైమరీ భోధన అనుభవం, జర్నీ ఇష్టం ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్. M. 7382733795, Wgl.
NTW-00

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

తాటిచెట్టు మీదపడి ఒకరి మృతి

రఘునాథపల్లి, మే 18: తాటి చెట్టు మీదపడి దినసరి కూలి మృతి చెందిన ఘటన మండలంలోని కంచనపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంచనపల్లికి చెందిన ఇరుగదిండ్ల లింగయ్య (45) కూలి పనులు చేస్తుంటాడు. గ్రామానికి చెందిన ఎలాబోయిన యాదగిరి ఇంటి ఆవరణలో ఉన్న తాటి చెట్టును తొలగించేందుకు శుక్రవారం లింగయ్యను కూలీగా తీసుకెళ్లాడు. తాటిచెట్టును నరుకుతున్న సమయంలో ఒక్కసారిగా చెట్టు విరిగి మీద పడింది. తీవ్రంగా గాయపడిన లింగయ్య జనగామలోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ లింగయ్య శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్‌యాదవ్ తెలిపారు.

నిందితుల అరెస్టు

వేలేరు, మే 18 : యువతి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై హరిత తెలిపారు. పీచర గ్రామ శివారు వావిలాలకుంట తండాకు చెందిన బానోత్ శిరీష (20) గత నెల 25న తన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. కాగా, శిరీష మృతిపై పలు అనుమానాలు వెలువడగా, ఏప్రిల్ 30న కాజీపేట ఏసీపీ తిరుమల్, ధర్మసాగర్ సీఐ మహేందర్, వేలేరు తహసీల్దార్ హెచ్ కొమి ఆధ్వర్యంలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. శిరీష ఆత్మహత్యకు పాల్పడడానికి ఆమె తండ్రి నారాయణ, అన్నయ్య అనిల్ కారణమని విచారణలో తేలింది. దీంతో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. హనుమకొండలో చదువుకుంటున్న శిరీష ఓ అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకోబోతున్నదని తెలిసి ఆమెను ఇంటికి తీసుకువచ్చి గదిలో బంధించి వేధించగా, ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

పకడ్బందీగా గ్రూపు-1 ప్రిలిమ్స్

- అభ్యర్థులకు అసౌకర్యం లేకుండా చూడాలి
- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి
- జిల్లా కలెక్టర్‌తో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 18 : గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్ష జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ కే మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి గ్రూపు-1 నిర్వహణపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, ఏసీపీ అంకిత్ కుమార్‌తో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 9న ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూపు -1 పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు. ఆ సమయంలో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేయాలని మహేందర్‌రెడ్డి ఆదేశించారు. పారదర్శకంగా, సజావుగా పరీక్ష జరగడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు. మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తుతో నిఘా ఉంచాలన్నారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్న పత్రాలను సంబంధిత పోలీసు హెడ్ క్వార్టర్లలో బందోబస్తు మధ్య భద్రపర్చాలని ఆయన సూచించారు. పోలీసు ఎస్కార్ట్ సహాయంతో వాటిని జాగ్రత్తగా పరీక్ష కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. రీజినల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ప్రారంభం నుంచి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

జిల్లాలో 14పరీక్ష కేంద్రాలు : కలెక్టర్

గ్రూపు-1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జిల్లావ్యాప్తంగా 3,697 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు తోపాటు 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, టాయిలెట్స్ ఇతర మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. సెంటర్ లోపలికి అభ్యర్థులు ఎలాంటి మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా తనిఖీ నిర్వహిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో కొమురయ్య, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, రీజినల్ కోఆర్డినేటర్ నర్సయ్య, డీఈవో రాము పాల్గొన్నారు.

కూనూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

జఫర్‌గడ్, మే 18 : అకాల వర్షాలతో ధాన్యం తడిసినా కొనుగోలు చేస్తామని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్, కూనూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొద్ది రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించినట్లు ఆంజనేయులు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పాలని సూచించారు. రైతులు అధైర్యపడొద్దని, ధాన్యం తడిసినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

రఘునాథపల్లి, మే 18 : మండలంలోని కోమల్లలో శనివారం శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయ ఆవరణలో నిర్వహించిన కల్యాణోత్సవంలో వేద పండితులు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో భక్తుల మధ్య అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేడుకల్లో పలువురు దంపతులు స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పెంట కృష్ణమూర్తి, నిర్వాహకులు వలబోజు వెంకటేశ్వర్లు, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు'

బచ్చన్నపేట, మే 18 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. శనివారం వా రు విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందు కు చర్యలు తీసుకుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ఆల్వాల ఎల్లయ్య, దిడ్డిగ రమేశ్, కర్రె నరేశ్, ఆల్వాల రమేశ్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, మేకల రాజు, మల్లవరం అరవింద్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, బాపురెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : బీఆర్ఎస్

బచ్చన్నపేట, మే 18 : సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించే వారినే ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని, ఇందుకు సరైన అభ్యర్థి బీఆర్ఎస్ బలపర్చిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలు, ఉపాధి, ఉద్యోగ విషయాల్లో ప్రభుత్వంపై కొట్లాడే దమ్మున్న వ్యక్తినే శాసనమండలికి పంపాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి అయితే నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై కొట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ బలపర్చిన వ్యక్తి అయితే ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకోవాల్సి వస్తుందని తెలిపారు. పట్టభద్రులు ఈ విషయంలో ఆలోచన చేయాలని ఇర్రి రమణారెడ్డి కోరారు. పట్టభద్రులకు న్యాయం జరుగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగకుండా చదువుకున్న వ్యక్తులు, పట్టభద్రులు అయిన ఓటర్లు ఆలోచనతో ఓటెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.

'మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలి'

జనగామ, మే 18 (నమస్తే తెలంగాణ) : మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న అన్నారు. నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో శనివారం జనగామలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఇండియా కూటమి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలోని కాంగ్రెస్ ఎంపీలు కీలకంగా ఉంటారని తీన్మార్ మల్లన్న తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి తిరోగమనంలో ఉందని, ఎన్నికలు జరిగిన అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న వార కల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిల్పూరు, మే 18 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. ధర్మసాగర్‌కు చెందిన భక్తులు తిరునగరి హరినాథ్- శ్రీనిధి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మి-మోహన్‌చారి దంపతులు, చిల్పూరు ఆర్ఐ కల్వల శ్రీనివాస్, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, రాజశేఖర్, మహేశ్, విశాల్, అజయ్, కృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

ఆలిండియా ఇంటర్ వర్సిటీ పవర్ లిఫ్టింగ్‌కు జట్టు ఎంపిక

హనుమకొండ చౌరస్తా, మే 18 : ఈ నెల 20 నుంచి 25 వరకు చెన్నయ్‌లోని టీఎన్‌పీఈ స్పోర్ట్స్ యూనివర్సిటీలో జరుగనున్న 'ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్' (పురుషుల, మహిళల) టోర్నమెంట్‌కు కేయూ జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి వెంకయ్య తెలిపారు. పురుషుల విభాగంలో లక్ష్మీ ప్రణయ్, విగ్నేశ్, చంద్రప్రకాశ్, మహిళల టీమ్‌లో శృతి, ప్రత్యూష ఉన్నారని, వీరికి చైతన్య భగత్ మేనేజర్‌గా వ్యవహరిస్తారన్నారు.

కేయూలో పార్ట్‌టైం అధ్యాపకుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, మే 18 : కేయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద పార్ట్‌టైం అధ్యాపకులు ఆందోళన చేపట్టారు. తమను కాంట్రాక్టు లెక్చరర్లుగా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. వీసీ తమకు న్యాయం చేయాలంటూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మెట్లపై బైటాయించి పార్ట్‌టైం అధ్యాపకులు నిరసన తెలిపారు. కొంత కాలంగా తమకు వీసీ జీతాల ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లను నెరవేర్చకపోతే ఆందోళన తీవ్రం చేస్తామన్నారు.

పాలకుర్తిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

జఫర్‌గడ్ : అమ్మవారికి పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

ఘనంగా వాసవీ మాత జయంతి

పాలకుర్తి, మే 18: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఓంకారేశ్వరస్వామి ఆలయంలో ఆర్యవైశ్యులు అమ్మవారికి పూజలు చేశారు. డప్పుచప్పుళ్లు, మంగళవాయిద్యాల మధ్య మహిళలు కోలాటాలతో ఆలయం వరకు ర్యాలీగా వచ్చారు. అర్చకుడు గంగు రఘుశర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి చీరె సారె సమర్పించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు వాసవీమాతకు మొక్కులు చెల్లించారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్ : వాసవీమాత జయంతి వేడుకలను శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్‌లో సంఘం సభ్యులు అమ్మవారి చిత్రపటం వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యుడు చిటిమిళ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ వాసవీ మాత ఆర్యవైశ్యుల ఆత్మాభిమానాన్ని, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటిందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు రేవూరి శ్రీనివాస్, బోనగిరి శ్రవణ్‌కుమార్, పూర్ణచందర్, ఇమ్మడి అశోక్, గందె సోమన్న, పాలకుర్తి రాజన్న, చలమయ్య, రాజ్‌కుమార్, సురేశ్, శ్రీధర్, శ్రీను, సతీశ్, రవి, హరిశంకర్ పాల్గొన్నారు.

జనగామలో నకిలీ నోట్ల చలామణి

- పెట్రోల్‌బంకులో రూ.200 నోటు ప్రత్యక్షం
- సీసీ కెమెరాల్లో అనుమానితుడి ఫొటో రికార్డు

పెట్రోల్‌బంకులో స్కూటీ వద్ద టోపీ పెట్టుకొని ఉన్న అనుమానితుడి చిత్రం, ఇన్‌సెట్‌లో నకిలీ నోటు

జనగామ చౌరస్తా, మే 18 : జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంకులో శనివారం నకిలీ రూ.200 నోటు వెలుగు చూసింది. దీంతో బంకు సిబ్బందితోపాటు స్థానిక వ్యాపార సంస్థల నిర్వాహకులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ పెట్రోల్ బంకులోకి నంబర్ ప్లేట్ లేని బ్లాక్ స్కూటీపైన తలపై టోపీ పెట్టుకొని వచ్చిన ఓ అనుమానితుడు రూ.300 పెట్రోల్ పోయించుకున్నాడు. రూ.200 కరెన్సీ నోట్లు రెండింటిని ఇవ్వగా పెట్రోల్ బిల్లు పోను మిగతా రూ.100 తీసుకొని అతడు వెళ్లినట్లు విధుల్లో ఉన్న సిబ్బంది తెలిపారు. అనుమానంతో రూ.200 నోట్లను పరిశీలించగా, అందులో ఒక నోటుపై 'ఫేక్ నోట్' అని రాసి కొట్టివేసినట్లు ఉందని వారు పేర్కొన్నారు. బంకులోని సీసీ కెమెరాల్లో నకిలీ నోటును చలామణి చేస్తున్న అనుమానితుడి దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని బంకు సిబ్బంది 'నమస్తే తెలంగాణ'కు వెల్లడించారు. ఇదిలా ఉండగా నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ముఠా ఏదైనా జనగామకు మళ్లీ వచ్చిందా? లేక ఎవరైనా ఆకతాయితనంతో ఈ పని చేశారా? అనే సందేహాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా నకలీ నోట్లపై ప్రజలు, వ్యాపార సంస్థల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని పలువురు చర్చించుకుంటున్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికను

సజావుగా నిర్వహించాలి

- జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 23,419
- 27 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 15 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, పీవోలు, ఏపీవోలకు ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి జిల్లాలో 23,419 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుష ఓటర్ల సంఖ్య 14915, మహిళా ఓటర్లు సంఖ్య 8503 అని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని షేక్ రిజ్వాన్ బాషా ఆదే